# రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించం

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి



**దుబ్బాక, ఏప్రిల్ 9 సిరి న్యూస్ః**
కొనుగోలు కేంద్రాల్లో పక్కాగా ధాన్యం కొనాలని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి నిర్వాహకులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీరు ఇవ్వకపోవడంతో సగానికిపైగా పంటలు ఎండిపోయాయని, పం డిన పంటలను సకాలంలో కొనుగోలు చేసి, మద్దతు ధర అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం దుబ్బాక మార్కెట్‌యార్డులో పీఏసీ ఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలోని చేర్వాపూర్, చెల్లాపూర్, దుంపలపల్లి, మండలంలోని హబ్షీపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదుబ్బాకలో మల్లన్నసాగర్ ప్రాజెక్టు ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు అందించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ సర్కారులో వానకాలం, యాసంగి రెండు పంటలను బాగా పండాయని, రైతులు పుష్కలంగా నీళ్లు అందినట్లు గుర్తుచేశారు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంట్, మద్ధతు ధరకు ధాన్యం సేకరంచి రైతులకు కేసీఆర్ అండగా నిలిచారని కొనియాడారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రైతులకు చేయూత కరువైందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వేగంగా ధాన్యం సేకరించి, రైతులకు వేగంగా డబ్బులు చెల్లించాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ ఆదేశించారు. కొర్రీలు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కైలాశ్, వైస్ చైర్మన్ నరేశ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో భాస్కరశర్మ , ఏవో ప్రవీణ్, దుబ్బాక మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, ఆస యాదగిరి, స్వామి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ, మెప్మా, ఐకేపీ, ఏఎంసీ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## డిప్యూటి తహశీల్దార్‌గా కరుణాకర్ రావు

**ఝరాసంగం ఏప్రిల్ 9 సిరి న్యూస్:**



ఝరాసంగం నూతన డిప్యూటీ తహశీల్దార్ గా జి.కరుణాకర్ రావుగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఝరాసంగంలో ఇప్పటి వరకు విధులు నిర్వహించిన డిప్యూటీ తహశీల్దార్ యాసిన్ ఖాన్ నిజాంపేట్ మండలానికి బదిలీపై వెళ్లడంతో గుమ్మడిదల తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న జి.కరుణాకర్ రావు నూతన డిప్యూటీ తహశీల్దార్ గా నియమితులయ్యారు. బుధవారం మండల కేంద్రంలోని సంగమేశ్వర స్వామి ఆలయంలోపూజలు నిర్వహించిన అనంతరంకార్యాలయంలో బాధ్యత లు స్వీకరించారు. తహశీల్దార్ తిరుమలరావు,ఆర్.ఐ రామారావు కార్యాలయ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు మెరుగైన సేవలు అందేలా తన వంతు సహకారం అందిస్తానని డిప్యూటి తహశీల్దార్ పేర్కొన్నారు.

## సిసిరోడ్డు పనులు ప్రారంభం

**చౌటకూర్, ఏప్రిల్ 09 సిరి న్యూస్**



చౌటకూర్ మండలంలోని తాడుదాన్ పల్లి గ్రామంలో బుధవారం సిసి రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్‌మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ ప్రారం భించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్జిఎస్ నిధులు రూ.5లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టినట్లు తెలిపారు కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు మౌలానా ఎస్సాన్ పాషా, భాను చందర్, రమేష్, చంద్రయ్య, మక్సుదలి, రసూల్ నవాజ్ ఎజాస్, కాశీనాథం, పెంటయ్య, జమాలుద్దీన్, ఈశ్వర్ గౌడ్, మొగులయ్య, బాల్రాజ్,లచ్చుమ్మ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు

## నూతన తహసిల్దార్‌కు సన్మానం

**గుమ్మడిదల రూరల్, ఏప్రిల్ 9 సిరి న్యూస్**



గుమ్మడిదల మండలానికి నూతన తహసిల్దార్‌గా పరమేశం ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు మూడు చింతల నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తులసి దాస్ మాజీ ఎంపిటిసి గోవర్ధన్ గౌడ్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మేకల యాదగిరి, ఆకుల ఆంజనేయులు, లలిత, నాయకులు మద్దటి వీర స్వామి, సంతోష్ రెడ్డి, ఖాజా పాషా, సంఘం కుమార్, యాదగిరి, హరీష్, మంగలి మురళి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు డీట్

**సంగారెడ్డి, ఏప్రిల్ 9 సిరి న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనియువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడం కోసం డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ ప్రారంభించిందనీ ఆర్టిపిషియల్ ఇంటెలిజెన్స్తో కూడిన డీట్ అంతర్జాల వేదికను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తేదీ:-04-12-2024 రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రారంభించారనని జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ తుల్జా నాయక్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ అంతర్జాల వేదికలో నిరుద్యోగులు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా నమోదు చేసుకోవచ్చు. డిట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా ఉద్యోగార్థుల ప్రాథమిక సమాచారంతోపాటు విద్యా ర్హతలు, నైపుణ్యాలు మొదలగు మౌలిక సమాచారంతో తమ ప్రొఫైలు పూర్తి చేయవలసి ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతకు నైపుణ్యాలు, విద్యార్హతలు, నివాసప్రాంతం మొదలగు ప్రాధాన్యతలఆధారంగా ఉద్యోగ సమాచారాన్ని అందిస్తుంది.ఈ అంతర్జాల వేదికలో (మ్యానుఫ్యాక్చరింగ్ ఐటీ ఫార్మా అగ్రికల్చర్) మొదలగు అనేక రంగాలకు సంబంధించిన ప్రైవేట్ సంస్థల యజమానులు (ఉద్యోగదారులు) నమోదు చేసుకుని వారికి కావలసిన నైపుణ్యాలు, అనుభవం మరియు అర్హతలను తెలియపరుస్తూ ఉద్యోగాలను ప్రకటిస్తారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ( ఏ వన్ ) ఆధారంగా పనిచేసే ఈ డీట్ డిజిటల్ ప్లాట్ఫామ్ నిరుద్యోగులను మరియు ఉద్యోగదారులను కలుపుతూ వీరిద్దరి మధ్య ఒక ప్రధాన వారధిగా పని చేస్తుంది. అదేవిధంగా నిరుద్యోగ యువత తమ ఆశించిన నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు వివిధ నైపుణ్య శిక్షణ సంస్థల మరియు కోర్సుల సమాచారం అందిస్తుంది. ప్రస్తుతం చదువుతున్న ఐటిఐ పాలిటెక్నిక్ డిగ్రీ విద్యార్థులకు కావలసిన ఇంటర్ షిప్, పూర్తయిన విద్యార్థులకు కావలసిన అప్రెం టిస్షిప్ ,లసమాచారం కూడా అందిస్తుంది.తెలంగాణ రాష్ట్రంలోని యువతకు ప్రైవేట్‌రంగంలో నిరంతర ఉద్యోగకల్పనలక్ష్యంగా ప్రారంభించిన ఈ డీట్ లో వెంటనే నమోదు చేసుకున్నట్లయితే మీ నైపుణ్యాలకు మీ విద్యాఅర్హతలకు సరిపోలే ఉద్యోగాలను వెంటనే పొందవచ్చు.ఆసక్తి, అర్హతలు కలిగిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ తుల్జా నాయక్ తెలిపారు.

## సింధు ఆదర్శ్ రెడ్డి పాదయాత్రలో మాదిరి ప్రిథ్వీరాజ్

**గుమ్మడిదల రూరల్, ఏప్రిల్ 9 సిరి న్యూస్**
పటాన్‌చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్,111వ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఈ రోజు బీరంగూడ నుండి రుద్రారం గణేష్ గడ్డ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు.

